BHARATH SAMACHAR DIGITAL

29, డిసెంబర్ 2025, సోమవారం భారత్ సమాచార్

నట్టల మందును వినియోగించుకోవాలి



భారత్ సమాచార్, మహబూబాబాద్ జిల్లా: గొర్రెలు, మేకలలో నట్టల నివారణకు ప్రభుత్వం సరఫరా చేసే మందును వినియోగించుకోవాలని సర్పంచ్ మద్దెల భిక్షపతి గౌడ్ గొర్రెలు, మేకల పెంపకందారులకు సూచించారు. మండలంలోని కోమటిపల్లిలో ఇనుగుర్తి ప్రాథమిక పశువైద్య కేంద్రం ఆధ్వర్యంలో చేపట్టిన నట్టల నివారణ మందును సర్పంచ్ భిక్షపతి గొర్రెలకు, మేకలకు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీవాల ఆరోగ్యం కోసం నట్టల మందును ఆయా బాధ్యులు వేయించి సద్వినియోగం చేసుకోవాలన్నారు. తారాసింగ్ తండాలో సైతం నట్టల మందును గొర్రెలకు, మేకలకు వేశారు. కార్యక్రమంలో తారాసింగ్ తండా సర్పంచి బద్రు నాయక్, వెటర్నరీ డా.రవీందర్, వైద్యసిబ్బంది, జీవాల పెంపకందారులు పాల్గొన్నారు.

© 2025 Bharath Samachar